https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 312 | కర్నూలు | ఆదివారం 24 మార్చి 2024

పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad







# రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు

- రాష్ట్రాన్ని డ్రగ్‌కు అడ్డాగా మార్చారు
- ఐదేళ్లలో గంజాయివనంగా మారిన ఏపి
- జగన్ పాలనలో సర్వనావనం అయ్యింది
- ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి
- టిడిపి వర్క్ షాప్‌లో శ్రేణులకు చంద్రబాబు పిలుపు

మిగతా 2లో

విజయవాడ,మార్చి23 (శ్రీచక్ర)

విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు.

## మెగాస్టార్ చిరంజీవిని కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో గౌరవించడం అభినందనీయం

**రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్.**



హైదరాబాద్, మార్చి 23 (శ్రీచక్ర) సుప్రసిద్ధ తెలుగు చలనచిత్ర నటుడు మెగాస్టార్ చిరంజీవిని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చి గౌరవించడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. హైదరాబాద్ నగరంలో శుక్రవారం రాత్రి ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఆహా సంస్థలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ లో ముఖ్యఅతిథిగా హాజరైన పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవిని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ బొకే అందజేసి అభినందించారు. ఈ ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో స్వయంకృషితో మెగాస్టార్ గా ఎదిగిన చిరంజీవి సామాజిక సేవా రంగంలో కూడా అందరికీ మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చిరంజీవి చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మ విభూషణ్ అవార్డును ఇచ్చి గౌరవించడం ఉభయ తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి తెలుగు చలనచిత పరిశ్రమలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అన్నపూర్ణ లాంటి ఎపి డ్రగ్స్‌కు అడ్డా

గత పదేళ్లలో ఉల్టా ఆంధ్రప్రదేశ్ గా మార్పు

పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు



2లో

## ఢిల్లీలో రౌడీయిజం మొదలయ్యింది

కేంద్రం తీరుపై ఆప్ నేతల ఆగ్రహం



2లో

## విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత

- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి
- కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి
- ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు

కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమిర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కొం టున్నారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు.




న్యూఢిల్లీ,మార్చి23 (శ్రీచక్ర)

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడిగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబం ధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కుంటున్నారు.ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు

మిగతా 2లో

## జాలో కాల్పుల విరమణ తీర్మానం..

'యూఎన్'లో చైనా, రష్యా వీటో



న్యూయార్క్: (శ్రీచక్ర)

గాజాలో తక్షణ కాల్పుల విరమణ పాటించాలని, హమాస్ వద్ద బంధీలుగా ఉన్నవారిని విడుదల చేయాలని ఐక్యాం జ్యసమితి(యూఎన్) భద్రతా మండలిలో అమెరికా ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది.

చైనా, రష్యా వీటో చేయడంతో తీర్మానం వీగిపోయింది.

యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్‌లోని 15 సభ్య దేశాల్లో 11 తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. తీర్మానానికి అల్జీరియా వ్యతిరేకంగా ఓటు వేయగా గుయానా ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఆకలితో అలమటిస్తున్న గాజా యుద్ధ బాధితులు మానవతా సాయం పొందేందుకు వీలుగా ఆరు వారాల పాటు కాల్పుల విరణమణ పాటించాలని అమెరికా తీర్మానం ప్రవేశపెట్టింది.అయితే దీనికి

ప్రత్యామ్నాయ తీర్మానంపై ఓటింగ్ కోసం ఐక్యరాజ్యసమితి భద్రతామండలి శనివారం మళ్లీ సమావేశం కానుంది. తీర్మానంలోని చైనా, రష్యాలకు అభ్యంతరమున్న పదాలను మార్చినట్లు తెలుస్తోంది. రంజాన్ సందర్భంగా గాజాలో తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలని తాజా తీర్మానంలో పొందుపరిచినట్లు సమాచారం.

# విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజి (తరువాయి)

. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు

. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడించారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లి కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.

ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు.

# మోదీ కీ గ్యారెంటీ'..

## థాంక్స్ చెప్పిన భూటాన్ పీఎం




థింపు: భూటాన్ (%దీప్త్రఝ్ఞఅ%)లో రెండ్రోజుల అధికార పర్యటన ముగించుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (%ఛ్ఞితీవఅంతీఝ వీశీఇఱ%) శనివారం సాయంత్రం స్వదేశానికి బయలుదేరారు.భూటాన్‌లో అధికారికంగా పర్యటించిన మోదీకి భూటాన్ ప్రధాని త్రెసింగ్ టొబగే కృతజ్ఞతలు తెలిపారు. మోదీని తన సోదరుడిగా పేర్కొంటూ, వాతావరణ ప్రతికూలత ఎదురైనప్పటికీ, స్వదేశంలో లోక్‌సభ ఎన్నికల బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ మోదీ ఇచ్చిన గ్యారెంటీ నిలుపుకొన్నారని ప్రశంసించారు. దీనిని "మోదీ కీ గ్యారెంటీ" ఫెనోమెనన్ అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తన సందేశాన్ని తెలియజేశారు.వాతావరణ ప్రతికూలత కారణంగా షెడ్యూల్‌కు ఒకరోజు ఆలస్యంగా భూటాన్ వెళ్లిన నరేంద్ర మోదీ తన పర్యటన ముగించుకుని పారో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తిరిగి పయనమయ్యారు. ప్రత్యేక గౌరవార్థం విమానాశ్రయం వద్ద ఆయనకు భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్, ప్రధాని త్రెసింగ్ వీడ్కోలు పలికారు. అనంతరం మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో కృతజ్ఞతలు తెలిపారు.

భూటాన్‌లో పర్యటన తనకు ఎంతో ప్రత్యేకంగా నిలిచిందని, భూటాన్ రాజు, ప్రధాని, ఇతర ప్రముఖులను కలుసుకునే అవకాశం లభించిందని, ఇరుదేశాల మైత్రీసంబంధాలను మరింత పెంపొందించే విధంగా తమ మధ్య చర్చలు జరిగాయని అన్నారు. తనకు భూటాన్ ప్రతిష్ఠాత్మక పౌర పురస్కారం "డ్రూక్ గాల్పో" లభించినందుకు కృతజ్ఞతలని, భూటాన్ ప్రజలు చూపించిన ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలని అన్నారు. భారతదేశం ఎప్పటికీ భూటాన్‌కు విశ్వసనీయ మిత్రుడిగా, భాగస్వామిగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# అన్నపూర్ణ లాంటి ఎపి డ్రగ్స్‌కు అడ్డా

అమరావతి,మార్చి23: ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ.. ఇప్పుడు యువతకు మత్తు సరఫరా చేసే డ్రగ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ ఏది కావాలన్నా దొరికే ఉడ్తా ఆంధ్రప్రదేశ్‌గా మారిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్నాయని వివరించారు. గత 10 ఏళ్లలో రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేరాఫ్ గా మార్చేశారని షర్మిల విరుచుకుపడ్డారు. డ్రగ్స్ రవాణా, వాడకంలో నంబర్ వన్ అనే ముద్ర పడిందన్నారు. '25 వేల కేజీల మాదక ద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరాయి. తమ తప్పు లేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్రాల నిఘా వ్యవస్థ సాయం లేకుండా వేల కోట్ల డ్రగ్స్ తీరానికి ఎలా చేరుతాయి? డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా? మీ అండ దండలతో డ్రగ్స్ రవాణాలో ఏపీ సేఫ్ హెవెన్‌గా మారింది. తెర వెనుక ఎవరున్నా నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐని కోరాం. ఆసియాలో అతి పెద్ద డ్రగ్ డీల్ మాఫియా వెనుక ఎవరున్నారో తేల్చాలి. పారదర్శక విచారణ కోసం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలి అని' కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# బీసీల డిమాండ్లు పరిష్కరించాలి

## రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలి

## బీసీ జోడో యాత్రను ప్రారంభించిన కృష్ణయ్య



హైదరాబాద్,మార్చి23 బీసీల డిమాండ్లు పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. జాతీయ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బీసీ జోడో యాత్రలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలని, బీసీ డిమాండ్లపై విధానపరమైన ప్రకటన చేసి తమ మేనిఫెస్టోలలో చేర్చాలని అన్నారు. 15 లక్షల ఉద్యోగాల భర్తీకి సానుకూలంగా ఉన్న పార్టీలకే మద్దతు ఇస్తామని, బీసీలకు టికెట్లు ఇచ్చిన పార్టీలకే ఎన్నికల్లో అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని, సంపన్న వర్గాలకు పెద్ద పీటవేసిందని మండిపడ్డారు. ఫీజు బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో రాష్ట్ర సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పేద, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు పన్నుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేక బ్జడెట్ కేటాయించడానికి మనసు
రావడం లేదని, ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తూ తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, 50 శాతం ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, నందగోపాల్, రాజ్‌కుమార్, అంజి, ప్రవీణ్‌ముదిరాజ్, ఉదయ్, రోహిత్, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రౌడీయిజం మొదలయ్యింది

న్యూఢిల్లీ,మార్చి23 లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత ఆప్ నేతల నిరసనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. పోలీసుల చర్యలో అర్థమవుతోంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసు వెళ్లేందుకు అడ్డుకుంటున్నారు. తమ పార్టీ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? తమను నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. తమ పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస న్నాం అని' సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని విస్మరించడమేనని విరుచుకుపడ్డారు
. ఓ జాతీయ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చేందుకు




ఆంక్షలు విధిస్తారా..? ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు

(మొదటి పేజి (తరువాయి)

గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో జరిగిన టీడీపీ వర్కషాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో.. గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటినుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేకపోయామని.. వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా.. కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని.. 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు.

వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయామని సీట్లు రానివారు కష్టపడలేదని కాదు.. రాష్ట్రంకోసం త్యాగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు.

# మాస్కోలో ఉగ్రదాడి..

## రష్యాకు అండగా ఉంటాం: ప్రధాని మోదీ

రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భారీ ఉగ్రదాడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లో ఐసిస్ ఉగ్రసంస్థ పాల్పడిన ఘాతుకాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.రష్యాకు, అక్కడి ప్రజలకు భారత్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.'మాస్కోలో జరిగిన దారుణమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. మా ఆలోచనలు, ప్రార్థనలు ఎప్పటికీ వారి కోసం ఉంటాయి. ఈ విషాద సమయంలో రష్యా ప్రభుత్వానికి, ప్రజలకు భారత్ సంఘీభావంగా నిలుస్తుంది' అని ట్విటర్‌లో పేర్కొన్నారు.
కాగా శుక్రవారం సైనిక దుస్తుల్లో కన్సర్ట్ హాల్‌లోకి చొచ్చుకొని వచ్చిన దుండగులు.. ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. కాల్పులతో పాటు బాంబులు విసిరి బీభత్సం సృష్టించారు. ఏం జరుగుతుందో తెలియక అక్కడున్న వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దాడికి తామే బాధ్యులమని ఉగ్రవాద సంస్థ ఐసిస్ ఇప్పటికే ప్రకటించింది.ఈ భయంకర ఘటనలో ఇప్పటి వరకు 60 మంది మృతి చెందగా.. 150 మందికి పైగా గాయపడ్డారు. ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ 'ఫిక్‌నిక్' సంగీత కార్యక్రమంలో ఈ దాడి




చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు.

# బైక్ ఢీ ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు







పెద్దకడబూరు, మార్చి 23 (శ్రీచక్ర) :
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి సమీపంలో నాల్గవ మైళ్ళు వద్ద కంబదహాల్ గ్రామ రహదారిలో బైక్ ఢీ కొని శనివారం ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పెద్దకడబూరు గ్రామానికి చెందిన వ్యక్తి దారిలో నడుచుకుంటూ వెళుతుండగా బాపురం గ్రామానికి చెందిన కురువ

వెంకటేష్ బైక్ పై వేగంగా వెళుతూ అదుపుతప్పి బలంగా ఢీ కొనడంతో పాదచారి కాలు విరిగిపోయింది. కంబదహాలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ పనులను పరిశీలించడానికి వెళ్తున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవసహాయం,

దళిత నాయకులు కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజు ప్రమాద ఘటన దగ్గరకు చేరుకుని గ్రామస్తులకు, 108 వాహనానికి సమాచారం అందించారు.

గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విజయవాడలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్ లో కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ పాల్గొన్నారు.



# ఎస్ విఇఇపి,ఈవీఎం లపై అవగాహన సదస్సు





మంత్రాలయం, మార్చి 23,(శ్రీచక్ర) : క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు భాగస్వామ్యం (ఎస్ విఇఇపి),ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) ల కార్యకలాపాల పై మంత్రాలయం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి అవగాహన కల్పించారు. శనివారం తహసీల్దార్ శ్రీధర్ మూర్తి ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో బూత్ స్థాయి అధికారులు, సెక్టోరల్ అధికారులకు ఎస్ విఇఇపి, ఈవీఎం ల అవగాహనలో భాగంగా కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ గురురాజారావు, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, శశిశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు, బీఎల్వో లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి విజయానికి సైనికులం



పెద్దకడబూరు, మార్చి 23 (శ్రీచక్ర) :
మంత్రాలయం ఎమ్మెల్యేగా నాల్గోసారి బాలనాగిరెడ్డి విజయానికి సైనికుల్లా పని చేస్తామని మాజీ ఎంపీటీసీ, గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కేపీ యల్లప్ప, హులికన్వి గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని హులికన్వి గ్రామంలో వారు మాట్లాడుతూ చిన్నతుంళం గ్రామంలో ఇటీవల కురువల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ వచ్చిన సందర్భంగా కురువ నాగరాజుతో కలిసిన ఉన్న ఫోటోను మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాడుకున్నారని, దానితో తమకు ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. తమ ఊపిరి ఉన్నంత వరకు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వెన్నంటి నడుస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బాలనాగిరెడ్డి విజయానికి సైనికుల్లా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తామంటే గిట్టనివారు అసత్య ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల బరిలో ఎవరు ఉన్నా వైసీపీ అభ్యర్థుల విజయానికి సె

# శ్రీ ధీరేంద్ర తీర్థుల ఆరాధన



మంత్రాలయం, మార్చి 23,(శ్రీచక్ర) : కర్నాటక రాష్ట్రం హొసరత్తి లో శ్రీ ధీరేంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో శ్రీ ధీరేంద్ర తీర్థుల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, పుష్పార్చన, ఫల పుష్పాభి శేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. ఉత్సవ మహో త్సవానికి ఇన్ఫోసిస్ అధినేత్రి సుధా నారాయణమూర్తి హాజరయ్యారు. ముందుగా ఆమె శ్రీ ధీరేంద్ర తీర్థుల మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మూల రామ దేవతల పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సుధామూర్తి కి పీఠాధిపతులు శేష వస్త్రము ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# దేశంలో మతోన్మాదాన్ని తరిమికొట్టాలి




పెద్దకడబూరు, మార్చి 23 (శ్రీచక్ర) :
దేశంలో మతోన్మాదాన్ని తరమికొట్టాలని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దస్తగిరి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్, రాజుగురు సుఖదేవ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీస్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టి దేశం కోసం ప్రాణాలు వదిలి వీరులుగా నిలిచారని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దేశంలో మతాల మధ్య చిచ్చులు పెడుతూ దేశ యువతను పక్క ద్రోవ పట్టిస్తుందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడిందిలేదన్నారు. దేశాన్ని హిందుతత్వం పేరుతో బిజెపి పార్టీ సర్వ నాశనం చేసిందని, దేశంలో మరోసారి బిజెపి అధికారం చేపడితే పెనుముప్పు తప్పదని, కాబట్టి దేశంలో యువత మేల్కొకపోతే బిజెపి పార్టీ మతాలను రెచ్చగొట్టి వచ్చే ఎన్నికల్లో అధికారం చేపడుతుందని తెలిపారు. దీనిని యువత మొత్తం తిప్పికొట్టి రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని తరమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, శ్రీరాములు, నాగేష్, అంజి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పూడిక తీత పనులు



పెద్దకడబూరు, మార్చి 23 (శ్రీచక్ర) :పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంళం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ బసమ్మ ఆధ్వర్యంలో శనివారం డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు చెత్తాచెదా రంతో నిండిపోయి మురుగు నీరు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండడంతో డ్రైనేజీలలోని పూడికను తీయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బసమ్మ, టీడీపీ నేతలు వీరేష్ గౌడ్, శివ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌళిక వసతుల కల్పనయే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వాటిపై శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు.

# మాధవరంలో కేంద్ర పోలీసు కవాతు



మంత్రాలయం, మార్చి 23,(శ్రీచక్ర) :మండల పరిధిలోని మాధవరం గ్రామంలో శనివారం కేంద్ర పోలీసు కవాతు నిర్వహించారు.రాబోఏ ఎన్నికల సందర్భంగా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రత దృష్ట్యా మాధవరం ఎస్సై కృష్ణమూర్తి, మంత్రాలయం ఎస్సై గోపీనాథ్ ఆధ్వర్యంలో గ్రామంలో కేంద్ర పోలీసు బలగాల కవాతు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బందెనావాజ్ తో పాటు కానిస్టేబుల్ వీరేష్, వీరాంజినేయులు వివిధ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో అన్నదానానికి రూ. 10 లక్షల విరాళం



మంత్రాలయం, మార్చి23, (శ్రీచక్ర) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహించే నిత్య అన్నదానానికి గాను బెంగళూరు కు చెందిన జలజాక్షి కుటుంబ సభ్యులు శనివారం రూ. 10 లక్షల చెక్కును మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు కు అందజేశారు.

ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం వారికి పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు శేష వస్త్రము ఫల పుష్ప మంత్రాక్షితలు, శ్రీ రాఘవేంద్ర స్వామి మెమెంటో తో పాటు పరిమళ ప్రసాదాలను ఇచ్చి ఆశీర్వదించారు.


# జర్నలిస్టుల సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టో లో పెట్టాలి




మంత్రాలయం, మార్చి 23,(శ్రీచక్ర) : జర్నలిస్టుల సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టో లో పెట్టాలని ఏపియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా, తాలూకా కార్యదర్శి హుశేని, కోశాధికారి సాబువలి ,ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయణ, మండల అధ్యక్షులు భీమరాయ, కార్యదర్శి వడ్డే వెంకట్ లు కోరారు. శనివారం ప్రముఖ జర్నలిస్ట్, స్వాతంత్ర్య సమర యోధులు సర్దార్ షహీద్ భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ ఐజేయూ పిలుపు మేరకు "జర్నలిస్టుల దేశ వ్యాప్త కోరికల దినం" ను పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో, రాఘవేంద్ర సర్కిల్ నుండి బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను అన్ని పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల పై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాఘవేంద్ర గౌడ్,నరసప్ప ,మహ్మద్ రఫీ,తిమ్మారెడ్డి యనుమల ఈరన్న, వీరేష్, కంతం నరసింహ,గాబ్రియల్,దివాకర్,పరమేష్ గౌడ్,చిదానంద పాల్గొన్నారు.

# మేకడోణ సర్పంచ్ కృష్ణగౌడ్ మృతి



పెద్దకడబూరు, మార్చి 23 (శ్రీచక్ర) :
పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ గ్రామానికి చెందిన సర్పంచ్ ఈడిగె కృష్ణగౌడ్ (80) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. మృతుడు కృష్ణగౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు. అయితే 15 రోజుల క్రితం నుండి అనారోగ్యం పూర్తిగా క్షీణించడంతో కృష్ణగౌడ్ కోలుకోలేక మృతి చెందారు. గ్రామ సర్పంచ్ మృతికి వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నేతలు గజేంద్రరెడ్డి, విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప, జాము మూకయ్య ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరారు.

# ఆత్మీయుల సలహా మేరకు త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం

- రాచమల్లు రాచరికం సాగనివ్వను

- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివ చంద్రారెడ్డి



ప్రొద్దుటూరు మార్చి 23(శ్రీచక్ర)బీ కొత్తపల్లి పంచాయతీలో జరుగుతున్న పరిణామాలు మీ అందరికీ తెలుసు అని అందుకే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశానని, మా ఆత్మీయుల సలహా మేరకు త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణంలోని కొనిరెడ్డి ఆయిల్ మిల్ లో ఆయన కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష మురళీధర్ రెడ్డి లతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఐదవ వార్డు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీలో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా మేము పనిచేస్తున్నామని వైసిపి అధికారం లోకి వచ్చిన ప్పటినుండి ఎమ్మెల్యే నాయకులను అనకదొక్కాలని చూస్తున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రతిపక్షం పాత్ర పోషించామన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్యే బావమరిది, ఎమ్మెల్యే అన్నతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామ న్నారు.ఎమ్మెల్యే రాచమల్లు టికెట్ ఇవ్వొద్దంటూ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడిన ఫలితం లేదన్నారు. కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ అసమ్మతి వర్గ నినాదం ఎమ్మెల్యే కు టికెట్ ఇవ్వకూడదని అభివృద్ధి కోసంపాటుపడే వారికి టిక్కెట్ ఇవ్వాలి అన్నారు. సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మంచి ఎమ్మెల్యేని గెలిపించు కోవాలని మీ అందరి అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించాన న్నారు. కార్యకర్తలు దోచుకొని దాచుకున్న ఎమ్మెల్యేకు సహకరించొద్దని తెలిపారన్నారు. ఇంతవరకు వైఎస్ కుటుంబానికి అహర్నిశలు పనిచేశానన్నారు. నేను రాచమల్లు కోసం పనిచేయడం లేదని కేవలం వైయస్సార్ కుటుంబం కోసమే పాటు పడ్డానన్నారు. కార్యకర్తలు ఆత్మీయులతో కలిసి త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టుపల్లి లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ సౌభాగ్యమ్మ, వార్డు సభ్యులు ఇస్మాయిల్, రమణారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వివి నగర్ సుమంత్, తాళ్లమ్మాపురం గిరి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆకలి తీర్చడం తనకు యంతో సంతృప్తి



ప్రొద్దుటూరు, మార్చి 23, (శ్రీచక్ర): పేద ప్రజల ఆకలి తీర్చడం తనకెంతో సంతృప్తిని ఇస్తుంది అంటూ రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసరి, గీరైస్, దాల్చా, పెరుగన్నం, పల్లీల చట్నీ, మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని దాదాపు 1000 మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ప్రొద్దుటూరు పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి ఎందరో వివిధ పనుల నిమిత్తం వస్తారని వారిలో పేదవారు వుంటారని, వారిలో కొంతమందికైన ఒక పూట ఆహారం అందించాలనే తలంపుతో తాను గత 2 సంవత్సరాలుగా అన్నదానం నిర్వహిస్తున్నానని వివరించారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని భగవంతుడు తనకు శక్తినిచ్చినంత కాలం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామకృష్ణ రాజు, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, నల్లం రవిశంకర్, సోములవారిపల్లి చక్రవర్తి, గంగాధర్ యాదవ్, రామయ్య గౌడ్, నేలటూరు దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సభను వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 23,(శ్రీ చక్ర):

పట్టణంలో ఈ నెల 27న జరిగే జగన్ సభను వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ఆయన వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జగన్ బహిరంగ సభను విజయవంతం చేయడానికి దశ దిశ నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 27న ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు చేపట్టిన బస్సు యాత్ర నేపథ్యంలో ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న మొట్టమొదటి బహిరంగ సభను వైసీపీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 27న ఇడుపులపాయలో 11 గంటలకు సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని మధ్యాహ్నం రెండు గంటలకు ప్రొద్దుటూరు చేరుకుంటారని సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ వేదికకు చేరుకుంటారని తెలిపారు. ఈ సభకు లక్ష 50 వేలతో జన సమీకరణ చేయాలన్న లక్ష్యం పెట్టుకోవాలని ఆదేశించారు. మే 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో అంటే 45 రోజులు వైసిపి శ్రేణులు కష్టపడి పనిచేసి వైసిపి అధికారం చేపట్టేలా ఉంటుందన్నారు. ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి నిరోధకుడని 35 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమి చేయలేని నిస్సహాయుడని 85 సంవత్సరాల వయసులో ఎలాంటి అభివృద్ధి చేస్తాడో ప్రజలకు వివరంగా తెలియచేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు వైసీపీ గెలవడానికి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు వివరించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఒక క్రమశిక్షణతో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును ప్రచారం చేస్తే విజయం తథ్యమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వాటి లబ్ధి గురించి వివరించారు. సభను సూపర్ సక్సెస్ చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకుని నేటి నుండే ప్రజలని సంసిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రొద్దుటూరులో జరిగే మేము సంసిద్ధం కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మరియు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 26వ వార్డు ప్రజలు వైసిపి కి ఏకపక్షంగా తీర్పునిస్తారు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 23, (శ్రీచక్ర):

26వ వార్డు ప్రజలు వైసిపి ప్రభుత్వానికి అండగా ఉండి ఏకపక్షంగా తీర్పునిస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారానికి విచ్చేయగా వారికి కో ఆప్షన్ మెంబర్ పాలగిరి ఖాజా, వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మరొకమారు తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 26వ వార్డుతో తమకు అవినాభావ సంబంధం వుంది

26వ వార్డుతో తమకు అవినాభావ సంబంధం వుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. వైసీపీ లో తన సతీమణి రాచమల్లు రమాదేవి ఈ వార్డు నుండి 2 సార్లు కౌన్సిలర్ గా గెలుపొందడంతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా కూడ గెలిచామని గుర్తు చేశారు. ఈ వార్డు ప్రజలు తమను అమితంగా అభిమానిస్తారని తెలిపారు. ప్రస్తుతం వార్డు కౌన్సిలర్ గా తన సతీమణి రాచమల్లు రమాదేవి, గతంలో పోటీ చేసిన పాలగిరి ఖాజా, ఫరీదా తో పాటు సరస్వతమ్మ కూడా ప్రస్తుతం వైసీపీ లోనే వుందని, వారంతా వైసీపీ గెలుపు కోసం పనిచేస్తారని వివరించారు. ల

## కొండేపి ఎమ్మెల్యే కు మాతృ వియోగం...



కొండేపి మార్చి 24 (శ్రీ చక్ర) కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తల్లి సుబ్బమ్మ వయసు (83) అనారోగ్యంతో శనివారం సాయంత్రం కన్నుమూశారు డోల సుబ్బమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమె తుది శ్వాస విడిచారు టంగుటూరు మండలం నాయుడుపాలెంలో గ్రామంలో నేడు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తెలిపారు

## ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు తన పదవికి రాజీనామా



ప్రొద్దుటూరు, మార్చి 23, (శ్రీచక్ర): వైసీపీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కేవీ సుబ్రహ్మణ్యం అలియాస్ కామిశెట్టి బాబు తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం ఆయన కడపలోని మేయర్ క్యాంప్ కార్యాలయం లో జిల్లా వైసీపీ అధ్యక్షుడు సురేశ్ బాబుని కలిసి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. కేవలం తన వ్యక్తిగత కారణాలవల్ల పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రొద్దుటూరు లో నావల్ల ఒక్కరు బాధపడ్డారని నిరూపిస్తే వాళ్లను క్షమాపణ కోరుతా

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 23, (శ్రీచక్ర):

ప్రొద్దుటూరు పట్టణంలో ఏ ఒక్క వ్యక్తి అయినా తాము వల్ల బాధపడ్డారని నిరూపిస్తే వాళ్లను క్షమాపణ కోరుతానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నెహ్రూ రోడ్డు లో జరిగిన తెలుగుదేశంపార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తనను విమర్శించిన ప్రతి నాయకుడు ఆ విమర్శలు నిరూపించాలని తెలిపారు. తన వల్ల నష్టపోయిన ఒక వ్యక్తి ని తీసికొని వచ్చి మీడియా ముందు మాట్లాడించాలని డిమాండ్ చేశారు. మే 13న జరిగే ఎన్నికలతో వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, కో ఆప్షన్ మెంబర్ పాలగిరి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సహాయ బాధ్యతలు అప్పగింత

## ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



ఉదయగిరి మార్చి 23 (శ్రీ చక్ర)
ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో టిడిపి నాయకులకు కార్యకర్తలకు అవసరమైనటువంటి న్యాయ సహాయం అందించేందుకు పూర్తిస్థాయి బాధ్యతలు, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తరపున ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అవసరమైనటువంటి న్యాయ సహాయం అందించుటకు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావుకు అప్పగించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న నేపథ్యంలో ఎనిమిది మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలకు అవసరమైనటువంటి న్యాయసహాయం ఆయన అందిస్తారని ఆయనను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఏ సమయంలో అయినా ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన ఆయన అందుబాటులో ఉంటారని ఏ సమయంలో అయినా ఆయనను సంప్రదించవచ్చని అన్నారు. ఈ క్రింద ఫోన్ నెంబర్లకు 7780582412 ,9441768202 వెంటనే ఫోన్ చేసి విషయం తెలియపరచవచ్చని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్ కార్యక్రమం

## పాల్గొన్న నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్





నెల్లూరు బ్యూరో మార్చి 23 (శ్రీ చక్ర)
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్ కార్యక్రమం లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల అభ్యర్థులు అలాగే ముఖ్య నాయకులతో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై పూర్తిస్థాయిలో దిశా నిర్దేశం మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేయనున్నారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాకర్లకు కృతజ్ఞతలు తెలియజేసిన నియోజకవర్గ లీగల్ సెల్

## నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు నూతన లీగల్ సెల్ టీమ్ ఏర్పాటు

## కార్యాచరణలోకి దిగిన నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు

ఉదయగిరి మార్చి 23 (శ్రీ చక్ర)
ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావుకు పూర్తిస్థాయి లీగల్ సెల్ బాధ్యతలు ఎన్నికలలో నిర్వహించేలా అప్పగించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో న్యాయ సహాయ బాధ్యతలు పూర్తిస్థాయి అప్పగించినందుకు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తరఫున పూర్తిస్థాయి న్యాయ సహాయం అందించేందుకు అలాగే ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అవసరమైనటువంటి న్యాయ సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అలాగే నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో అవసరమైనటువంటి న్యాయ సహాయం అందించేందుకు ఆయన నూతన టీం లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఒక న్యాయ సహాయ టీం లో అడ్వకేట్ మనోరమ, తిరుపతయ్య, రమేష్, అశోక్, జమీర్ తదితరులతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందువలన నియోజకవర్గంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అవసరమైనటువంటి న్యాయ సహాయం అందించేందుకు తమ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపుకు శక్తివంచన లేకుండా ,అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ , జనసేన, భాజపా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను గెలిపించినందుకు కృషి చేయాలని ముఖ్యంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోని అన్ని వర్గాల వారికి



విస్తృతంగా తీసుకువెళ్లాలని ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతినెల 18 ఏళ్ళు పైబడిన మహిళలకు నెలకు 1500 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందించడం జరుగుతుందని అన్నారు. ఇవే కాక అన్నదాత ద్వారా రైతుకు 20వేల రూపాయలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బీసీ సామాజిక వర్గాలకు 50 ఏళ్లకే నెలకు 4 వేల రూపాయలు పెన్షన్ అందించడం జరుగుతుందని అన్నారు. ఇవే కాకుండా ప్రతి పేదవాడిని ఆర్థికంగా ఎదిగే విధంగా పూర్ టు రిచ్ , తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఒక రాగానే అమలు చేస్తుందని అన్నారు. అందువలన మళ్లీ రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న అలాగే నియోజకవర్గ అభివృద్ధి జరగాలన్న తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం నియోజకవర్గంలోని ప్రజలు నాయకులు కార్యకర్తలు ఏకమై శక్తివంతం లేకుండా కృషి చేయాలని తద్వారా నియోజకవర్గంలో కాకర్ల సురేష్ ను గెలిపించుకొని మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు కానుక ఇవ్వాలని అన్నారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను చేసుకోవచ్చని తెలిపారు. అప్పుడే రాజధాని లేని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయగలరని దేశంలో ఇతర రాష్ట్రాలతో మన రాష్ట్రం పోటీ పడాలి అన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అందాల అన్న రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలన్న రాజధాని అభివృద్ధి చెందాలన్నా అది ఒక్క నారా చంద్రబాబు నాయుడు ద్వారానే అవుతుందని అందుకోసం తమంత తెలుగుదేశం గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ తిరుపతయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు తులసి తదితరులు పాల్గొన్నారు.

# బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి సంధ్యారాణి

గూడూరు, మార్చి 23( శ్రీ చక్ర):
గూడూరు పట్టణం గత వారం రోజుల నుండి మునిసిపాలిటీ లో త్రాగు నీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతుంటే, నీరు అందివకుండా కాలయాపనం చేస్తున్న మునిసిపల్ అధికారుల తీరుకు నిరసనగా టవర్ క్లాక్ సెంటర్ నందు మహిళలతో కలసి బిందెలతో నిరసన తెలుపుతున్న పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గత వారం రోజుల నుండి నీటి సరఫరా లేక గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పగిలిన పైపులైన్లు యుద్ధం ప్రాతిపదికన బాగు చేయాల్సి ఉండగా, మీనమేషాలు లెక్కేసుకుంటూ నీటి సరఫరా పునరుద్ధరించడానికి ఇంకా రెండు రోజులు పడుతుంది అని చెప్పడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య చేస్తున్నారు పైపులైన్లు పగిలిపోయి నీటి సరఫరా సరిగా లేక పట్టణ ప్రజలు దాహార్తితో అల్లాడిపోతుంటే మున్సిపల్ అధికారులు చోద్యం చూడడం బాదాకరం వేసవికాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి అందించ కుండా అవేవి పట్టనట్లు అధికారులు సాకులు చెబుతూ,



నిధులు లేమి తో పైప్ లైన్లు పునరుద్ధరించలేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పడం దారుణం గత కొద్ది రోజులుగా వార్డు లో ఉన్న మా నాయకులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు ఇకనైనా త్వరతాగాతిన మరమత్తులు చేపట్టి ప్రజలకు త్రాగు నీరు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు గుండాల లీలావతి, మట్టం శ్రావని రెడ్డి,గుండాల భారతి,తాళ్ళ సుబమ్మ,గుండాల శ్రీదేవి,సుబరత్నమ్మ,శ్యామల, సుప్రజా,సుధా,లక్ష్మిశైలజ,స్రవంతితదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయం

## ౨ అల్లం.రమణయ్య చేతుల మీదగా నగదు అందజేత

కోట మార్చి 23 (శ్రీ చక్ర): కోట మండలంలోని శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వాహకులు అల్లం రమణయ్య చేతుల మీదుగా షేక్.యస్థాని కి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని శ్యామసుందం౯పురం గ్రామానికి చెందిన షేక్.యస్థాని భార్య షేక్. జరీనా కొంత కాలంగా అనారోగ్యంగా బాధపడుతూ ఉండడంతో శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య స్పందించి పదివేల రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ వారు ఉన్నారు.



# శ్రీ సీత సమేత కోదండ రామ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు




కోట మార్చి 23 (శ్రీ చక్ర): కోట మండలంలోని చిట్టేడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త (అయ్యప్ప స్వామి) జన్మదినోత్సవంను పురస్కరించుకొని శ్రీ సీత సమేత కోదండ రామ స్వామి వారి దేవాలయంలో అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేకంగా పూజలకు భజనలు నిర్వహించడం జరుగుతుంది.ఈ మేరకు ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి అభిషేకం,అభిషేకం అనంతరం గణపతి, షణ్ముఖ,లక్ష్మి ,నారాయణ, అయ్యప్పలు స్వాముల అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా అష్టోత్తర పూజ అనంతరం భజన,అనంతరం హరివరాసనం స్వామికి శయన హారతి,
చివరిగా ప్రసాద వితరణ ఉంటుందని పెద్దలు తెలిపారు.అభిషేకం కు ఆవుపాలు ఆవు నెయ్యి భక్తులు తెచ్చుకుంటే వాటితో వారే స్వయంగా స్వామికి అభిషేకం చేయవచ్చు. అలానే అందరూ కూడా సంప్రదాయ దుస్తులు ధరించి రాగలరు.ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి యొక్క కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని దేవస్థానం సభ్యులు తెలియజేశారు.

## మెగా రక్తదాన శిబిరం



గూడూరు రూరల్ మార్చి 23 (శ్రీ చక్ర):
గూడూరులో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా మెగాబ్రదర్స్ సేవాసమితి, అఖిలభారత చిరంజీవి యువత సభ్యులు తీగల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో శనివారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో "మెగా రక్తదాన శిబిరం" నిర్వహించడం జరిగింది. రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో పెద్ద సంఖ్యలో రామ్ చరణ్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 27 వ తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు పేటేటి చంద్రనీల్,ఓంకార్, భాస్కర్,సాయి కిరణ్, సూర్య, మోహన్, వసంత్, శివ, సాయి, తిరుపాల్ మరియు మెగాభిమానులు పాల్గొన్నారు.

## చినవెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1.0 లక్షల విరాళం



ద్వారకా తిరుమల. మార్చి 23(శ్రీచక్ర) చినవెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు శనివారం రూ. 1,00,000 లను విరాళంగా అందజేశారు. గుడివాడ కి చెందిన ఆవుల రాంబాబు ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ సూపరింటిండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించి, అభినందించారు.

## నారా భువనేశ్వరి రాక ఆరూరు టీడిపి మహిళా నాయుకుల్లో ఉత్సాహం కేక



శ్రీ చక్ర ప్రతినిధి చిట్టమూరు మార్చ్ 23 తిరుపతి జిల్లా వాకాడు మండలానికి చెందిన తిరువూరు గ్రామం నందు చంద్రబాబు అరెస్టు కారణంగా జీర్ణించుకోలేని టీడిపి కార్యకర్త మృతి చెందిన విషయం తెలుసుకున్న నారా భువనేశ్వర్ అమ్మ కుటుంబం ఈరోజు గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్, మండల అధ్యక్షుడు కిషోర్ నాయుడు స్వాగతం సుస్వాగతం తో నారా భువనేశ్వర్ అమ్మ పర్యటన జరిగింది వాకాడు మండలం తిరుమూరు గ్రాంనికి నారా భువనేశ్వర్ అమ్మ చేరుకుంది. చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా టిడిపి కార్యకర్త జీర్ణించుకోలేక తిరిగిరాని లోకానికి వెళ్లిన వ్యక్తి టిడిపి కార్యకర్త కుటుంబానికి మూడు లక్షల రూపాయలు చెక్కును నారా భువనేశ్వర్ అమ్మ చేతుల మీదుగా ప్రాణాలు కోల్పోయిన కుటుంభానికి అందజేశారు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున వాకాడు మండలం చిట్టమూరు మండలం కోట మండలం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తిరుమూరుకు చేరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆరూరు పంచాయితీ నాయకులు గ్రామ సర్పంచ్ కాకి చెంగమ్మ, ఏడుకొండలు, శివారెడ్డి , గిరి నాయుడు,ముత్తు రాజా, ఎల్లయ్య , ఉదయ్, దేవుడు, శ్యామ్,కాంతమ్మ,వెంకటసుబ్బమ్మ, భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఆర్ ఎల్ వి -02 టెస్టింగ్ లివిజయవంతం

### ఇస్రో మరో ముందడుగు




శ్రీ చక్ర ప్రతినిధి: సూళ్లూరుపేట మార్చి 23
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ భవిషత్ ప్రయోగాల కోసం చేస్తున్న పరిశోధనల్లో
భాగంగా రీయూజబుల్ లాంచ్ వెహికల్ - 02 వ వాహన టెస్టింగ్ ను విజయవంతముగా పూర్తి చేయడం జరిగింది, కర్ణాటకలోని చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ నుండి పరీక్షించడం జరిగింది, ఆర్ఆర్వి ఎల్ ఈ ఎక్స్ -02 ల్యాండింగ్ ప్రయోగం ద్వారా రీయూజబుల్ లాంచ్ వెహికల్ (ఆర్ఎల్వీ) టెక్నాలజీ రంగంలో ఇస్రో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. హెలికాప్టర్ సహాయం తో 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు తీసుకువెళ్లి అక్కడనుండి అర్ ఎల్ వి .వదలడం జరిగింది , శాస్త్రవేత్తలు నిర్దేశించిన ప్రకారం సరిగ్గా రన్ వేపై అర్ ఎల్ వి ల్యాండ్ కావడం జరిగింది, అర్ ఎల్ వి లోని బ్రేక్ .పారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేకులు, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టం ను ఉపయోగించి రన్ వే పై ఆగడం తో ప్రయోగం విజయవంతముగా పూర్తి కావడం జరిగింది.

# గూడూరు నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన





గూడూరు రూరల్ మార్చి 23 (శ్రీ చక్ర):
నారా భువనేశ్వరి అధ్యక్షతన చిల్లకూరు మండలం ఎ5 హెూటల్ నందు మహిళలతో జరుగుతున్న మహిళా శ్రామిక శక్తితో భువనేశ్వరి మాటా మంతిలి కార్యక్రమంలో పాల్గొన్న పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ అభ్యర్థి
నియోజకవర్గంలో మహిళలు బ్రతుకు సాగు జీవనం కోసం ఇక్కడ ఉన్న అనేక కంపెనీ లలో పనులకు వెళుతున్న వారితో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు వారు మాట్లాడుతూ బ్రతుకు సాగించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ప్రజలు ఎవరు ఆకలితో ఇబ్బందులు పడకూడదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తే... వైసిపి ప్రభుత్వం వచ్చి వాటిని తీసి వేసిందని గుర్తు చేశారు కుటుంభ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక చదువుకోవాలన్న ఆశ ఉన్న ఆడపిల్లల కోసం ఉమ్మడి ప్రభుత్వం కలలకు రెక్కలు కార్యక్రమం ద్వారా, వారు ఎంతవరకు అయినా చదువుకోవచ్చని అన్నారు రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్న రాబోయే ఎన్నికల్లో మీరంతా సరైన నిర్ణయం తీసుకుని ఓటు వేయాలని సూచించారు.
రాబోయే ప్రభుత్వంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని టిడిపి అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది బిడ్డలు చదువుతున్న వారికి ఒక్కొక్కరికి 15 వెల రూపాయలు వంతున నగదు ఇస్తుందని, మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

# ప్రచురణ కొరకు




కుక్కునూరు మార్చి 23 శ్రీ చక్ర
బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధనకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని కుక్కునూరు మండల సిపిఐ కార్యదర్శి మైస్సాక్షి వెంకటాచారి పిలుపునిచ్చారు. శనివారం నాడు కుక్కునూరు మండలం కుక్కునూరులో సిపిఐ కార్యాలయంలో విప్లవ వీరులు సర్దార్ భగత్ సింగ్ 93వ వర్ధంతిని సిపిఐ మండల నాయకులు ఘనంగా జరిపారు. 1908 లో జన్మించిన భగత్ సింగ్ భారత స్వాతంత్ర సంగ్రామంలో విప్లవ మార్గంలో పోరాడి 1931 మార్చి 23వ తేదీన బ్రిటిష్ ముస్కరులు చే ఉరికావించబడ్డారని వెంకటాచారి పేర్కొన్నారు. భగత్ సింగ్ తో పాటు ఆయన అనుచరులు రాజ్ గురు సుఖదేవులను కూడా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భగత్ సింగ్ తో పాటు ఉరి తీశారని ఆయన తెలిపారు. భగత్ సింగ్ ఆశయాలకు విరుద్ధంగా నేటి పాలకులు పాలన చేస్తున్నారని లౌకిక వ్యవస్థను ప్రజాస్వామ్య వ్యవస్థను మత సామరస్యాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా భారతదేశ లౌకిక వ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని మత సామరస్యాన్ని
కాపాడే పార్టీలకు రానున్న ఎన్నికలలో ప్రజలు ఓట్లేసి గెలిపించాలని వెంకటాచారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కుక్కునూరు మండల సహాయ కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కూరాకుల బాబురావు మడివి జోగేష్ ఆర్ బీమా కలుము మంగ మడకం మంగ ఆర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలు చిట్టమూరు పాఠశాలలో పగడ్బందీ లో




శ్రీ చక్ర ప్రతినిధి: చిట్టమూరు మార్చ్ 23: తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం విద్యా కేంద్రం లో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు చిట్టమూరు పోలీస్ శాఖ చురుగ్గా ఉన్న కారణంగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు టైం కి హాజరవుతున్నారని ఎలాంటి సమస్యలు లేకుండా చిట్టమూరు పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టరు
పరీక్షా ప్రాంగణంలో పరిశుభ్రంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న పాఠశాల నందు ప్రశాంత వాతావరణ కనిపిస్తుంది పరీక్ష ఆవరణంలో ఎక్కడా కూడా అవకతవకలో లేకుండా పరీక్షా కేంద్రంలో పరీక్షలు పగడ్బందీగా నిర్వహించారు

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాల పరామర్శ



గూడూరు, మార్చి23(శ్రీ చక్ర):తిరుమూరు గ్రామం నందు బాధిత కుటుంబం పిడుగు వెంకట స్వామి కుటుంబాన్ని శ్రీమతి నారా భువనేశ్వరమ్మ తో కలసి పరామర్శలో పాల్గొన్న పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు %డ% నియోజకవర్గ అభ్యర్థి నారా చంద్రబాబు నాయుడు ని వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన సమయంలో ఆ అన్యాయాన్ని చూసి భరించలేక కొందరు అభిమానులు గుండెపోటుతో మరణించారు చంద్రబాబు నాయుడుకి వీరాభిమానులైన అమరుల కుటుంబాలను పరామర్శించే కార్యక్రమంలో బాగంగా నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టి బాధిత కుటుంబాలను పరామర్శలో
భాగంగా ఈ రోజు వాకాడు మండలం తిరుమూరు గ్రామం నందు బాదిత పిడిగు వెంకటస్వామి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం
అధికారంలోకి రాగానే కుటు ంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దువ్వూరు మధు రెడ్డి, జిల్లా, మండలస్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ? పోషణ పక్షోత్సవాలు



ద్వారకాతిరుమల. మార్చి23(శ్రీచక్ర) జంగారెడ్డిగూడెం ఎస్ సి డి ఎస్ ప్రాజెక్టు ద్వారకా తిరుమల సెక్టార్ లో ఈనెల 9 వ తారీఖు నుంచి 23వ తారీకు వరకు జరిగినపోషణ పక్షోత్సవంలో భాగంగా శనివారం ముగింపు సమావేశం మండలం లోని రాజా పంగిడిగూడెం గ్రామ పంచాయతీ పరిధి అంగన్వాడి కేంద్రంలో సెక్టర్ సూపర్వైజర్ టీ మేరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పోషకాహారం ఆవశ్యకతను తల్లులకు వివరించి ఆహారాలతో పాటు మిల్లెట్స్ ని కూడా ఉపయోగించాలని తెలియజేశారు ఈ సమావేశంలో వెల్ బేబీ షో ని నిర్వహించరు అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందించారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుమతి .నాగలక్ష్మి . శైలజ .సింధు. నాగలక్ష్మి . సుందరి . సుకేసిని. సచివాలయ మహిళా పోలీస్ . సెక్రటరీ వెల్ఫే రెసిడెంట్ ఏఎన్ఎం దుర్గా పాల్గొన్నారు




# బుల్లెట్ రైలు ఎప్పుడు పట్టాలెక్కుతుందంటే..



దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందనే విషయంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తాజాగా బుల్లెట్‌రైలు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ప్రకటన చేశారు.
2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కుతుందని చెప్పారు. 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన ఈమేరకు వివరాలు వెల్లడించారు.
'బుల్లెట్ రైలు కోసం 500కి.మీల పొడవైన ప్రాజెక్టును నిర్మించేందుకు వివిధ దేశాలకు దాదాపు 20 సంవత్సరాలు పట్టింది. కానీ, భారత్ ప్రపంచ స్థాయి సౌకర్యాలతో 8-10 ఏళ్లలోనే పూర్తిచేయనుంది. 2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కనుంది. మొదట గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు దీన్ని నడపనున్నాం. 2028 నాటికి ముంబయి-అహ్మదాబాద్ పూర్తి మార్గం అందుబాటులోకి రానుంది' అని మంత్రి చెప్పారు.
దేశంలోనే ఈ తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. 251కి.మీ మేర పిల్లర్లు, 103 కి.మీ మేర ఎలివేటెడ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం జరిగిందనట్లు మంత్రి గతంలోనే చెప్పారు. ఈ రైలు సేవలు అందుబాటులోకి వస్తే కేవలం 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబయి చేరుకోవచ్చు. ఈ రైలు మార్గం ముంబై, థానే, వాపి, వడోదర, సూరత్, ఆనంద్, అహ్మదాబాద్‌లను కలుపుతుంది. ఇప్పటికే ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న ఎనిమిది నదులపై వంతెనల నిర్మాణం పూర్తయినట్లు సమాచారం. ముంబై, థానే మధ్య సముద్రంలోని సొరంగం నిర్మాణం పనులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నట్లు తెలిసింది.

# మొదటి విద్యుత్‌కారును ఆవిష్కరించిన ఫేమస్ కంపెనీ



ప్రపంచవ్యాప్తంగా ఇకపై పూర్తిగా విద్యుత్ కార్లనే తయారు చేసి విక్రయించాలని జర్మనీ వాహన సంస్థ ఫోక్స్‌వ్యాగన్ నిర్ణయించుకుంది. తాజాగా భారత్‌లో తన మొదటి విద్యుత్ కారు 'ఐడీ.4'ను ఆవిష్కరించింది.
గ్లోబల్‌గా ఉన్న ప్రముఖ కార్ల తయారీ సంస్థలు కొత్త పంథాను అనుసరిస్తున్నాయి. క్రమంగా దాదాపు అన్ని కంపెనీలు ఈవీవైపు మొగ్గుచూపుతున్నాయి. అందులో భాగంగా తాజాగా ఫోక్స్‌వ్యాగన్ భారత్‌లో విద్యుత్ వాహన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ ఏడాదిలోనే ఈ కారును విపణిలోకి విడుదల చేయనున్నట్లు ఫోక్స్‌వ్యాగన్ ప్యాసింజర్ కార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సేల్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్) మైఖేల్ మేయర్ తెలిపారు.
ఐడీ.4ను రెండు వేరియంట్‌లతో తీసుకోస్తున్నారు. 62 కిలోవాట్‌అవర్ సామర్థ్యం ఉన్న వేరియంట్ ఒక్కఛార్జ్‌లో 336 కిమీ వరకు వెళ్లగలదు. సింగిల్-మోటార్, రియర్-వీల్-డ్రైవ్‌తో అందుబాటులో ఉంటుంది. రెండోది 82 కిలోవాట్‌అవర్ సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది ఒక్కఛార్జ్‌తో 443 కిమీలు వెళ్లగలదు. సింగిల్-మోటార్, డ్యూయల్-మోటార్, ఆల్-వీల్-డ్రైవ్‌తో మార్కెట్‌లో రానుంది. ధరకు సంబంధించి కంపెనీ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే రూ.50లక్షలు-రూ.60లక్షల మధ్య ధర ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. త్వరలో ఈ కారును మార్కెట్‌లోని తీసుకురానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి.
ఈ ఏడాది భారత ప్రయాణికుల వాహన విపణి 5-7 శాతం మేర పెరిగే అవకాశం ఉందని.. తాము 10-15 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. క్రమంగా విద్యుత్‌కార్లను ఆవిష్కరణను పెంచుతూ సమీప భవిష్యత్తులో పూర్తిగా ఈవీలను తయారుచేస్తామని మేయర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రపంచవ్యాప్తంగా ఫోక్స్‌వ్యాగన్ ముందు వరుసలో ఉందని చెప్పారు.

# క్రెడిట్ కార్డులు వాడుతున్నారా..? కీలక మార్పులు చేసిన బ్యాంకులు



మారుతున్న జీవనప్రమాణాల కారణంగా చాలామంది క్రెడిట్ కార్డులు వాడుతున్నారు. సమయానికి ఆన్‌లైన్‌లో వస్తువులు కొనడం, ఆఫ్‌లైన్‌లో షాపింగ్ చేయడం, కరెంట్ బిల్లులు పే చేయడం, పెట్రోల్‌బంక్‌లో స్వైప్ చేయడం..వంటి చాలాపనులకు నిత్యం క్రెడిట్‌కార్డులు వాడుతుంటారు. అయితే కొన్ని ప్రత్యేకకార్డుల్లో ఆయా క్రెడిట్‌కార్డు సంస్థలు రివార్డు పాయింట్లు ఇస్తూంటాయి. వాటిని క్లెయిమ్ చేసుకుని ఇతర వస్తువులు వంటివి ఉచితంగా పొందే అవకాశం ఉంటుంది. తాజాగా కొన్ని బ్యాంక్‌లు అందిస్తున్న క్రెడిట్‌కార్డు లాంజ్ యాక్సెస్, రివార్డ్‌పాయింట్ల విషయంలో కీలక మార్పులు చేస్తున్నాయి. ఆ వివరాలేంటో తెలుసుకుందాం.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల ద్వారా చేసే అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తుంది. ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బీఐ అందిస్తున్న ఆరమ్, ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బీఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం పడనుంది.

**ఐసీఐసీఐ బ్యాంక్**

కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.35,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డ్, మేక్ మై ట్రిప్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్లాటినం క్రెడిట్ కార్డ్ సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ మార్పులు కూడా కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి.

**యస్ బ్యాంక్**

ఐసీఐసీఐ బ్యాంక్ తరహాలోనే యస్ బ్యాంక్ కూడా లాంజ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరించింది. ఏప్రిల్ 1 నుంచి ఏ త్రైమాసికంలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10,000 వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది.

**యాక్సిస్ బ్యాంక్**

మాగ్నస్ క్రెడిట్ కార్డ్‌పై రివార్డ్ పాయింట్లు, లాంజ్ యాక్సెస్‌తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్/ఆభరణాలు, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం రూ.50,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది.



# ఆర్సీబీతో తొలి మ్యాచ్.. సీఎస్‌కే అదిరిపోయే న్యూస్! యార్కర్ల కింగ్ వచ్చేశాడు?

ఐపీఎల్-2024 సీజన్ మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. చెపాక్ వేదికగా తొలి మ్యాచ్‌లో చెన్నైసూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.
ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు సీఎస్‌కే అదిరిపోయే న్యూస్ అందింది. ఆర్సీబీతో మ్యాచ్‌కు ముందు ఆ జట్టు యువ పేసర్, శ్రీలంక యార్కర్ల కింగ్ మతీషా పతిరాన పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. తొలి మ్యాచ్ జట్టు సెలక్షన్‌కు పతిరాన అందుబాటులో ఉండే ఛాన్స్ ఉంది. ఈ విషయాన్ని అతడి మేనేజర్ అమిలా కలుగలగే సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. పతిరానా ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. అతడు నిప్పులు చెరిగేందుకు సిద్దమయ్యాడని పతిరానాతో కలిసి ఉన్న ఫోటోను కలుగలగే ఎక్స్‌లో షేర్ చేశాడు. కాగా బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో పతిరానా మోకాలికి గాయమైంది. దీంతో అతడు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. టీ20 సిరీస్ మధ్యలోనే వైదొలిగిన పతిరానా నేరుగా కొలంబోలోని హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌కు వెళ్లి పునరవాసం పొందాడు. ఈ క్రమంలో ఐపీఎల్-2024 ఫస్ట్‌హాఫ్‌కు దూరం కానున్నాడని వార్తలు వినిపించాయి. కానీ అతడు ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో ఈ క్యాష్‌రిచ్ లీగ్‌లో భాగం కానున్నాడు. అతడికి శ్రీలంక క్రికెట్ కూడా క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా గతేడాది సీఎస్‌కే ఛాంపియన్స్‌గా నిలవడంలో పతిరానాది కీలక పాత్ర. 12 మ్యాచ్‌ల్లో 18 వికెట్లు పడగొట్టి డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేరుగాంచాడు.

# ఢిల్లీ పవర్ హిట్టర్ దెబ్బ..

## పాపం సొట్ట పడిపోయింది!



ఢిల్లీ క్యాపిటల్స్ యువ సంచలనం జేక్ ఫ్రేజర్ మెగర్క్ సంచలన షాట్‌తో మెరిశాడు. అతడి పవర్ హిట్టింగ్ కారణంగా కొత్త స్టేడియంలో ఓ స్టాండ్ టాప్‌నకు సొట్ట పడింది.
ఇందుకు సంబంధించిన వీడియోను ఢిల్లీ క్యాపిటల్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. కాగా ఐపీఎల్-2024 ఆరంభానికి ముందు సౌతాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి గాయం కారణంగా తప్పుకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడి స్థానాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మెగర్క్‌తో భర్తీ చేసింది.
మెల్‌బోర్న్‌కు చెందిన 21 ఏళ్ల మెగర్క్ హార్డ్ హిట్టింగ్‌కు పెట్టింది పేరు. లెగ్ స్పిన్ బౌలర్ కూడా! ఏడాది జనవరిలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ సందర్భంగా ఆస్ట్రేలియా తరఫున అరంగేట్రం చేసిన అతడిని రూ. 50 లక్షలకు మెగర్క్‌ను ఢిల్లీ సొంతం చేసుకుంది.

ఇక శుక్రవారం సీఎస్‌కే- ఆర్సీబీ మ్యాచ్‌తో చెపాక్‌లో ఐపీఎల్ పదిహేడో ఎడిషన్ ఆరంభం కానుండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ శనివారం(మార్చి 23) తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఛండీగర్‌లోని మల్లన్‌పూర్‌లో కొత్తగా నిర్మించిన స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది.
ఈ నేపథ్యంలో ఇప్పటికే అక్కడికి చేరుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మల్లన్‌పూర్ మైదానంలో ప్రాక్టీసు మొదలుపెట్టింది. ఇక బ్యాట్‌తో బరిలోకి దిగిన మెగర్క్ అద్భుత షాట్లతో అలరించాడు. ఈ క్రమంలో అతడు భారీ సిక్సర్ కొట్టగా మల్లన్‌పూర్ స్టేడియం స్టాండ్ పైభాగంలో సొట్టపడింది.

ఇందుకు సంబంధించిన దృశ్యాలను పంచుకుంటూ.. "ప్రియమైన మల్లన్‌పూర్ స్టేడియం.. క్షమించు.. హృదయపూర్వకంగా క్షమాపణలు" అంటూ జేక్ ఫ్రేజర్ మెగర్క్ పేరిట క్యాప్షన్ జతచేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కాగా బిగ్‌బాష్ లీగ్‌లో మెరుపులు మెరిపించిన మెగర్క్.. ఢిల్లీ క్యాపిటల్స్ మిడిలార్డర్‌లో హ్యారీ బ్రూక్ లేని లోటును తీర్చేందుకు సిద్ధమయ్యాడు.

# ఐపీఎల్ చరిత్రలో తొలిసారి ఇలా..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో ముందడుగు పడింది. క్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో తొలిసారి చెవిటి, దృష్టి లోపం ఉన్న అభిమానుల కోసం సంకేత భాష మరియు వివరణాత్మక వ్యాఖ్యానాన్ని అందించనున్నారు. చెవిటి, దృష్టి లోపం ఉన్న అభిమానుల సౌకర్యార్థం స్టార్ స్పోర్ట్స్ ఛానల్ ఈ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఐపీఎల్ 2024 సీజన్ తొలి మ్యాచ్ నుంచి ఈ తరహా వ్యాఖ్యానం? అమల్లోకి రానుంది.
ఈ నూతన ఒరవడిని అమల్లో పెట్టేందుకు ఐపీఎల్ అధికారిక ప్రసారకర్త అయిన స్టార్ స్పోర్ట్స్ ఇండియా సైనింగ్ హ్యాండ్స్ (%×ూ౧%) న్యూస్‌తో చేతులు కలిపింది. ఐఎస్‌హెడ్ నిపుణుల ఆధ్వర్యంలో ఫీడ్‌ను భారతీయ సంకేత భాషను ఉపయోగించి బాల్ టు బాల్ అప్‌డేట్స్ ఇస్తామని స్టార్ స్పోర్ట్స్ వెల్లడించింది. సంకేత బాష ఫీడ్‌తో పాటు సాధారణ వెర్బల్ స్కోర్ అప్‌డేట్స్ కూడా ఉంటాయని పేర్కొంది. ఈ వెసులుబాటుతో చెవిటి, దృష్టి లోపం ఉన్న క్రికెట్ అభిమానులు గేమ్‌లోని ప్రతి క్షణాన్ని ఆస్వాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేసింది.
ఇదిలా ఉంటే, ఇవాల్టి నుంచి ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. చెన్నైలోని చెపాక్ వేదికగా జరిగే సీజన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సీఎస్‌కే.. ఆర్సీబీతో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# జూన్‌లో డబుల్ ఇస్మార్ట్ విడుదల



మాస్ ఆడియన్స్‌ను ఎంతగానో మెప్పించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని నటించిన ఈ సినిమాకు సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' సిద్ధమైన సంగతి తెలిసిందే. దీని విడుదల తేదీపై రామ్ కామెంట్ చేశారు.

ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడే మార్చి 8న విడుదలచేస్తామని వెల్లడించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో వాయిదా వేస్తున్నట్లు ఇటీవల తెలిపారు. తాజాగా రామ్ ఈ సీక్వెల్ విడుదల వివరాలను తెలిపారు. జూన్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అప్పటికి ఎన్నికల హడావిడి అంతా అయిపోతుందని.. అందుకే వాయిదా వేసినట్లు చెప్పారు. ఎట్టకేలకు రిలీజ్‌పై క్లారిటీ రావడంతో ఆయన ఫ్యాన్స్ సంతోషపడు తున్నారు. 2019లో విడుదలైన 'ఇస్మార్ట్ శంకర్' సూపర్ హిట్ కావడంతో దీన్ని హిందీతో సహా పలుభాషల్లో రీమేక్ చేశారు. అక్కడ కూడా విజయాన్ని అందుకుంది. అందుకే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్‌ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నారు. చార్మి, పూరీ జగన్నాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సీక్వెల్ గురించి రామ్ మాట్లాడుతూ.. 'ఈ సారి వినోదం, యాక్షన్ అన్నీ డబుల్. మీ అందరికి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికి మేం తిరిగి వచ్చేశాం' అన్నారు.

# రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్

టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇరాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.

# ఓటిటి బిజినెస్‌లోకి ఎన్టీఆర్



టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వాహకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్ గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు. ఈ చిత్ర దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా అనంతరం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు తారక్

# ఎందరికో మార్గదర్శకుడు చిరంజీవి

## అభినందనలు తెలిపిన అల్లు అరవింద్

సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చినందుకుగాను సినీ ప్రముఖులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. చిరు గురించి నిర్మాత అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబం నుంచి ఎంతోమంది ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు బాట వేసింది ఆయనేనన్నారు. 'పవన్‌కల్యాణ్ నుంచి అల్లు శిరీష్ వరకూ.. అందరూ ఆయన వేసిన బాటలో నడుస్తూ సినీ పరిశ్రమలో కెరీర్ నిర్మించుకున్నారు. అంత పెద్ద రహదారి వేశారాయన అని అన్నారు. ఎంతో మంది యువ నటీనటులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారన్నారు. చిరంజీవి సినీ కెరీర్, ఆయన ఎదుర్కొన్న సవాళ్లపైనా మాట్లాడారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఆహా సంస్థలు సంయుక్తంగా సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్‌ని నిర్వహించాయి. శుక్రవారం ఉదయం జరిగిన చర్చా కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు, విమర్శకులు, విశ్లేషకులు పాల్గొన్నారు. నిర్మాత స్వప్న దత్, ఎస్‌కేఎన్, సుస్మితా కొణిదెల, ఆనంద్ దేవరకొండ తదితరులు పాల్గొని.. తమ తదుపరి చిత్రాల విశేషాలు పంచుకున్నారు. సినీ రంగంలో వస్తోన్న మార్పులపై అభిప్రాయాలు తెలియజేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో యువ నటీనటులు సందడి చేశారు. తేజ సజ్జా డ్యాన్స్‌తో అలరించారు.





# 90ఏళ్లు పూర్తి చేసుకున్న చిత్ర పరిశ్రమ

మలేషియా వేదికగా వేడుకలు: మంచు

తెలుగు చలన చిత్ర పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. ఈ వేడుకల ద్వారా ఫండ్ రైజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 'మా' సభ్యుల బాగోగుల కోసం వాటిని ఉపయోగించనున్నామన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ శనివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో మంచు మాట్లాడారు. మలేసియా వేదికగా జులై నెలలో వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సినీ పెద్దలతో చర్చించి.. వారి ఆశీస్సులు తీసుకుని తేదీని ప్రకటిస్తాం. ఈ మేరకు జులైలో షూటింగ్‌లకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని కోరాం. దీనిపై ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు సానుకూలంగా స్పందించారు. దేశంలోని ఐదు అసోసియేషన్లతో 'మా' ఒప్పందం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ఘన కీర్తిని చాటి చెప్పేందుకే ఈ వేడుకల నిర్వహణ అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు గొప్ప దశలో ఉంది. ఈ సమయంలోనటీనటులుగా ఉన్నందుకు గర్వపడుతున్నా.

# ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రమోషన్స్ షురూ

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది.




ఇదిలావుంటే ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే మృణాళ్ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమెరికన్ నటి 'మరిస్సా రోజ్ గార్డన్' ముఖ్య పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. అలాగే మజిలీ మూవీ హీరోయిన్ 'దివ్యాంశ కౌశిక్' ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు.

కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ది గ్రేవ్, బ్లడ్ అండ్ బోన్, బ్లాక్ హార్ట్, వైల్డ్ సిటీ లాంటి చిత్రాలు మరిస్సాకి మంచి పేరు తెచ్చాయి. మైండ్ ఓవర్ మర్డర్ అనే టీవీ సిరీస్ కూడా ఆమెకి మంచి గుర్తింపు తీసుకోచ్చింది.
కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఈ సినిమాలో కనిపించనున్నారు.
కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్.

# శ్రీరామనవమికి బాలీవుడ్ రామాయణపై ప్రకటన



యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ రామాయణం. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ యొక్క మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ఎ÷-లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

Printed and Published and Owned by Dr.K. HARINATH REDDY on behalf of Abhyudaya Publications, Cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist, Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist., Andhra Pradesh, RNI No.